www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 19 మార్చి 2024
5
అన్నమయ్య



'మిట్స్' అధ్యాపకులకు డాక్టరేట్ ప్రదానం

ప్రజాశక్తి-మదనపల్లి

మదనపల్లి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్‌లో ఇంగ్లీష్ అండ్ ఫారెన్ లాంగ్వేజ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ఎం. పార్వతి డాక్టరేట్ పొందారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ తెలిపారు. తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ నుంచి డాక్టర్ పట్టాను అందుకున్నారని తెలిపారు. 'ఏ కంపరేటివ్ స్టూడై అఫ్ ది సెలెక్టెడ్ షార్ట్ ఫిక్షన్ అఫ్ ఆర్ కె నారాయణ అండ్ విలియం ఫాల్కనర్' అనే అంశంపై చేసిన పరిశోధనకుగాను ఆమె డాక్టరేట్ పొందారని చెప్పారు. కరెస్పాండెట్ డాక్టర్. ఎన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపల్ డాక్టర్ సి. యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ సమీనా అభినందనలు తెలియజేశారు.



ఎం. పార్వతి

ప్రశాంతంగా 'పది' పరీక్షలు ప్రారంభం

- మొదటి రోజు 962 మంది గైర్హాజరు

ప్రజాశక్తి- రాయచోటి

పదో తరగతి పరీక్షలు జిల్లాలో సోమవారం ప్రశాంతంగా ప్రారంభం అయ్యాయి. అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా 492 పాఠశాలలున్నాయి. ఎయిడెడ్ 5, ఎపిఎంఎస్ 17, ఎపి ఆర్ఎస్ 6, ఎస్ హెచ్ఆర్ ఎంఎం 1, బిసి వెల్ఫేర్ 4, ప్రభుత్వ తొమ్మిది కెజిబివి 22, ఎంపిఎల్ 5, ప్రయివేట్ 190, సోషల్ వెల్ఫేర్ 11, ట్రైబల్ వెల్ఫేర్ 8, జడ్‌పి 214 పాఠశాలలున్నాయి. పదో తరగతి పరీక్షలు ఉదయం 9:30 నుంచి 12:45 నిమిషాల వరకు నిర్వహించారు. 23,536 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 22,574 మంది హాజరు అయ్యారు. 963 మంది విద్యార్థులు గైర్హాజరయారు. జిల్లా వ్యాప్తంగా 129 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో ఎ కేటగిరి 58, బి కేటగిరి 55, సి కేటగిరి 16 సెంటర్లు ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేసి 144 సెక్షన్ ఏర్పాటు చేశారు. **కలకడ :** మండలంలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో మొదలైనట్లు కస్టోడియన్ మునీంద్ర నాయక్ తెలిపారు. మండలంలో 10వ తరగతి పరీక్షలు కలకడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆదర్శ పాఠశాల, కోన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షలు పకడ్బందీగా అన్ని సౌకర్యాలు కల్పించి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కలకడ పరీక్ష కేంద్రంలో 207 మంది విద్యార్థులు పరీక్షలు రాయవలసి ఉండగా పరీక్షలకు మొత్తం విద్యార్థులు హాజరైనట్లు సిఎస్ వెంకటరమణ తెలిపారు. ఆదర్శ పాఠశాల నందు 219 మంది విద్యార్థులు పరీక్షలు రాయవలసి ఉండగా వారిలో రెగ్యులర్ ఇద్దరు, కంపార్ట్మెంటల్ ఐదుగురు గైర్హాజరై 212 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు సిఎస్ రామానుజులు తెలిపారు. అదే విధంగా కోన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొత్తం వందమంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావలసి ఉండగా వారిలో రెగ్యులర్ ఇద్దరు, కంపార్ట్మెంటల్‌లో ఏడుగురు గైర్హాజరైనట్లు తెలిపారు. **నిమ్మనపల్లి:** మండల పరిధిలో పదోవ తరగతి పబ్లిక్ పరీక్షలు మొదటిరోజు ప్రశాంతంగా జరిగాయని ఎంఇఒలు నారాయణ, పద్మావతి లు తెలిపారు. మండల కేంద్రమైన నిమ్మనపల్లి లోని జడ్‌పి హైస్కూల్ (తెలుగు), జడ్పీ హైస్కూల్ (ఉర్దూ) పాఠశాలలో పదవ తరగతి పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. మొదటిరోజు తెలుగు పరీక్షకు 343 మంది విద్యార్థులకు గాను 316 మంది పరీక్షకు హాజరయ్యారన్నారు. 27 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని తెలిపారు. మండలంలోని నాలుగు హై స్కూల్స్, ఆదర్శ పాఠశాల, కస్తూరిబా విద్యాలయ నుంచి విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు తెలిపారు. **పుల్లంపేట :** కష్టపడ్డ విద్యార్థి ఫలితం పొందాలని, మాస్ కాపీయింగ్‌కు ఎటువంటి అవకాశం లేకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తున్నామని రాష్ట్ర పరిశీలకులు మస్తానయ్య తెలిపారు. మండల పరిధిలోని మూడు పరీక్ష కేంద్రాలను రాష్ట్ర పరిశీలకులు మస్తానయ్య పరిశీలించారు. మండల పరిధిలోని పదవ తరగతి పరీక్షలు మూడు కేంద్రాల్లో నిర్వహించగా 414 మంది విద్యార్థులు హాజరవ్వాల్సి ఉండగా 390 మంది విద్యార్థులు హాజరయ్యారని 14 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఎంఇఒ నాగ తిరుమలరావు తెలిపారు. **కలికిరి:** పది పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనట్లు ఎంఇఒ కరీముల్లా తెలిపారు. కలికిరి మండలంలో ప్రభుత్వ బాలుర హై స్కూల్, జడ్‌పి హెచ్ఎస్ బాలికల హైస్కూల్, జడ్‌పి హెచ్ఎస్ మహల్ తెలుగు హై స్కూల్ మూడు పరీక్ష కేంద్రాలలో పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. మూడు కేంద్రాలలో 616 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 580 మంది హాజరయ్యారని, 36మంది గైర్హాజరైనట్లు తెలిపారు. **పీలేరు :** పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. పీలేరు పట్టణంలో ఏడు పరీక్ష కేంద్రాలు, గ్రామీణ ప్రాంతాల్లోని తలుపుల, రేగళ్లులో మరో రెండు పరీక్ష కేంద్రాలలో ఏర్పాటు చేశారు. మొదటి రోజు విద్యార్థులు ఉదయం 8:30 గంటలకు తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు తెలుగు పరీక్షకు 1598 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా వారిలో 1521 మంది మాత్రమే హాజరయ్యారని 77 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరయ్యారని మండల విద్యాశాఖ అధికారులు లోకేశ్వర్ రెడ్డి, పద్మావతి తెలిపారు. పరీక్షలు రాయడానికి వచ్చిన విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా తగిన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమల్లో ఉందని, విద్యార్థులకు అత్యవసర ప్రాథమిక వైద్య సేవలు కూడా అందుబాటులో పెట్టామని తెలియజేశారు. స్థానిక ప్రధాన జిల్లా పరిషత్ మెయిన్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివిన ముగ్గురు ప్రత్యేక ప్రతిభావంతులైన విద్యార్థులు కూడా పరీక్షకు మరొకరి సహకారంతో హాజరయ్యారు.



రాయచోటి : పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న డిఇఒ



పీలేరు : పరీక్షకు హాజరైన విభిన్న ప్రతిభావంతురాలు, పక్కన సహాయకురాలు



పుల్లంపేట : విద్యార్థులను తనిఖీ చేస్తున్న పోలీసులు

ఇవిఎం గోడౌన్‌పై నిఘా పెట్టాలి

- కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

ప్రజాశక్తి - రాయచోటి

ఇవిఎంలు భద్రపరిచిన గోడౌన్ వద్ద 24-7 ప్రకారం నిరంతరం పటిష్టమైన నిఘా ఉండాలని కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రాయచోటి పట్టణంలోని మార్కెట్ యార్డ్‌లో ఉన్న ఇవిఎం గోడౌన్‌ను కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, ఎస్‌పి కృష్ణారావు వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు మొత్తం 4893 బియులు, 4220 సియులు, 4847 వివి ప్యాట్ లు వచ్చాయని పేర్కొన్నారు. వీటన్నిటిని ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తనిఖీ చేస్తున్నామని చెప్పారు. అనంతరం వివిధ అంశాలలో రాజకీయ పార్టీ ప్రతినిధులు అడిగిన సందేహాలకు కలెక్టర్ సమాధానం ఇచ్చారు. ఇవిఎం యంత్రాలు బియులు, సియులు, వివి ప్యాట్‌లను, అక్కడి భద్రతా చర్యలు చాలా పకడ్బందీగా ఉండాలని గోడౌన్ లోపల బయట సిసి కెమెరాల నిఘా నిరంతరాయంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఇవిఎం గోడౌన్‌కు సంబంధించిన రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్హాన్ అహ్మద్ ఖాన్, డిఆర్‌ఒ సత్యనారాయణ, ఆర్‌డిఒ రంగస్వామి, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



ఇవిఎంను పరిశీలిస్తున్న కలెక్టర్

హడావుడిగా ఫ్లెక్సీలు, బ్యానర్లు తొలగింపు

- ముఖ్యమంత్రి, మంత్రుల ఫొటోలపై న్యూస్ పేపర్ల అతికింపు
- ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-పీలేరు

దేశవ్యాప్తంగా ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చిన 40 గంటలు దాటితే కానీ పీలేరు పట్టణంలో కొందరు అధికారులకు ఎన్నికల నియమావళి అమల్లో ఉన్న విషయం గుర్తుకు రాలేదు. 'ఎన్నికల నియమావళికి తూట్లు' శీర్షిక పేరిట ప్రజాశక్తిలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించి సోమవారం స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణలోని సచివాలయం భవనంపై రాసిన బోర్డుకు ఇరువైపులా ఉన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఫోటోలకు, అలాగే కార్యాలయం ఆవరణలో గోడలకు అంటించిన పారిశుధ్య ఆరోగ్యం గోడ పత్రికలపై ముద్రించిన ముఖ్యమంత్రి చిత్రాలను మీడియా ప్రతినిధులు ఫోటోలు తీసేశారు. అలాగే జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఎస్‌పి స్థానిక ఎన్నికల అధికారుల బృందం పోలింగ్ కేంద్రాల పర్యటనా కార్యక్రమం కూడా ఉండడంతో మేల్కొన్న సంబంధిత అధికారులు హుటాహుటిన ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రి చిత్రాలపై న్యూస్ పేపర్లు అంటించేందుకు చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ సమీపంలో వారపు సంతకు వెళ్లే మార్గం ప్రారంభంలో ఉన్న పంచాయతీ వాణిజ్య సముదాయంపై కూడా ఓడైఎస్‌పి నాయకుడు ముఖ్యమంత్రి, మంత్రి, ఎంపి, స్థానిక ఎమ్మెల్యే, సర్పంచ్ ఫొటోలతో ఏర్పాటు చేసిన ప్రచార ఫ్లెక్సీని కూడా హడావిడిగా తొలగించారు. నిబంధనల ప్రకారం తొలగించాల్సిన రాజకీయ పార్టీల ఎన్నికల ప్రచార సామగ్రిని పూర్తిగా తొలగించడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారన్న ఆరోపణలు పట్టణంలో వినిపిస్తున్నాయి.



ప్రజాప్రతినిధుల ఫోటోలకు పేపర్లు అతికింపు



సచివాలయం బోర్డుకు ఉన్న ప్రజాప్రతినిధుల ఫోటోలకు పేపర్లు అతికింపు

'ఫ్యూచర్‌మైండ్స్'కు జాతీయ ఉత్తమ అవార్డు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

పట్టణంలోని ఫ్యూచర్ మైండ్స్ పాఠశాలకు జాతీయ ఉత్తమ అవార్డు లభించింది. ఈ మేరకు ఢిల్లీలో సోమవారం నిర్వహించిన ఎన్ఎఎస్ఎ సమావేశంలో అధ్యక్షులు కుల భూషణ శర్మ, బోలో ఇంగ్లీష్ చైర్మన్ అమిత్ చేతుల మీదుగా పాఠశాల కరస్పాండెంట్ నందకిశోర్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఎఎస్ఎ ఆధ్వర్యంలో నిర్వహించిన బోలో ఇంగ్లీష్ కోర్స్ ప్రాజెక్టులో తమ పాఠశాల జాతీయస్థాయి ఉత్తమ పాఠశాలగా అవార్డు అందుకుందని పాఠశాల కరస్పాండెంట్ నందకిశోర్ తెలియజేశారు. విద్యార్థులలో ఆంగ్ల పట్ల భయం పోగొట్టడానికి ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి కృషితో దేశవ్యాప్తంగా ఉపాధ్యాయులకు జూమ్ తరగతుల ద్వారా శిక్షణ అందించి విద్యార్థులకు ఆంగ్లంలో శిక్షణ ఇచ్చి మెలుకువలు నేర్పించామని చెప్పారు. ఇందులో భాగంగా నిర్వహించిన ఆన్‌లైన్ పరీక్షలలో గత ఏడాది తమ పాఠశాల రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం సాధించిందని చెప్పారు. తమ పాఠశాలలో విద్యార్థులకు పోటీ పరీక్షల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని చెప్పారు. నేటి పరిస్థితులకనుగుణంగా ఎప్పటికప్పుడు విద్యార్థులకు తర్ఫీదునిస్తూ ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. తమ పాఠశాలకు ఉత్తమ అవార్డు రావడానికి సహకరించిన ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు.



అవార్డు అందుకుంటున్న నందకిశోర్

పక్కాగా పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు : కలెక్టర్

ప్రజాశక్తి-పీలేరు

జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లోనూ కనీస సౌకర్యాలు పక్కాగా ఉండాలని కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్, ఎస్‌పి కృష్ణారావు, జెసి ఫర్హాన్‌అహ్మద్‌ఖాన్ కలిసి పీలేరు మండల పరిధిలోని సంజయ్ గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటుచేసిన ఇవిఎం స్ట్రాంగ్ రూములను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 1,609 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని అన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు అన్ని పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలైన తాగునీరు, మరుగుదొడ్డి, ఫర్నిచర్, విద్యుత్ సౌకర్యం, లైటింగ్ పరికరాలు ఉండాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి ర్యాంప్ తప్పనిసరిగా ఉండాలన్నారు. తహశీల్దార్లు, ఇఆర్ఒలు, జిల్లా అధికారులు పోలింగ్ కేంద్రాలను తప్పనిసరిగా సందర్శించి కనీస వసతులు లేని పాఠశాలలు, కాలేజీలను గుర్తించి, అక్కడ అన్ని వసతులు ఉండేటట్లు చూడాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం నిక ఆయా పోలింగ్ కేంద్రం నెంబరు పెయింట్‌తో రాయించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.



ఎన్నికల సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ అభిషిక్త్ కిశోర్



సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ప్రజాగళం విజయవంతం : టిడిపి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

వైసిపి అవినీతి, అరాచక ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, వైసిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్రం సర్వనాశనం అయిందని టిడిపి మండల అధ్యక్షులు గన్నే సుబ్బనరసయ్యనాయుడు, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కోటూరు సుబ్రహ్మణ్యం నాయుడు తెలిపారు. సోమవారం పార్లమెంట్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వైసిపి, కాంగ్రెస్ పార్టీలు వేరు కాదని అన్నారు. వైసిపిపై రాష్ట్ర ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని, జగన్ ప్రభుత్వాన్ని అధికారం వైసిపి మంత్రులు అభివృద్ధిలో కాకుండా అవినీతిలో పోటీపడుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో టిడిపి ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును 72 శాతం పూర్తి చేసిందని, 2019 అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం పూర్తిగా పోలవరం ప్రాజెక్టును నిర్వీర్యం చేసిందని, రాష్ట్రం లోని ప్రాజెక్టులు అన్ని అర్ధాంతరంగా మారాయని అన్నారు. కలెక్టరేట్ కార్యాలయాలు, రైతు బజార్ భవనాలు, ప్రభుత్వ కళాశాలలతో సహా అనేక ప్రభుత్వ ఆస్తులను వైసిపి ప్రభుత్వం తనఖా పెట్టిందని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి కూటమిదే విజయమని చెప్పారు. కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు ఆర్ సతీష్ కుమార్‌రాజు, టిఎన్ ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్, నియోజకవర్గ యువ నాయకులు పరుశురాం నాయుడు, సూర్యనారాయణ రాజు, హరికృష్ణ పాల్గొన్నారు.

మహిళా సాధికారతే లక్ష్యం : డిసిసి

ప్రజాశక్తి - రాయచోటి

బిజెపి దత్త పుత్రులు బాబు, జగన్, పవన్‌లను రాజకీయ సమాధి చేయాలని కాంగ్రెస్ పార్టీ ప్రజలను కోరారు...



నియామక పత్రాలను అందజేస్తున్న డిసిసి అధ్యక్షులు

పునరావాస నియోజకవర్గం కన్వీనర్ సింగర్ రామకృష్ణారెడ్డి సిఫారసు మేరకు పుంగనూరుకు చెందిన షేక్ మునీ నాను పట్టణ మహిళా అధ్యక్షురాలుగా, రిజ్వానాను వైస్ ప్రెసిడెంట్‌గా, యం.ఎస్ అసీమను పట్టణ అధ్యక్షులుగా, పుంగనూరు మండల అధ్యక్షులుగా బుద్ధారెడ్డి నియమిస్తూ నియామక పత్రాలను జిల్లా కార్యాలయంలో అధ్యక్షులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు రూ. లక్ష, ఇందిరమ్మ అభయం పథకం కింద ప్రతి నిరుపేద మహిళలకు రూ. 5 వేలు మహిళలకు గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ ధరను రూ. 500 చేస్తామని చెప్పారు. ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయడంతో పాటు రైతులు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందన్నారు. ఇల్లు నిర్మించుకునే వారికి ఐదు లక్షల రూపాయలు ఇస్తూ, ప్రతి రైతుకురైతుకు రూ. 3 లక్షల రుణమాఫీ ఇస్తామని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ నాయకుడురఫీ, పట్టణ అధ్యక్షుడు ఖాదర్, జిల్లా చీఫ్ సెక్రెటరీఅలీమ్, కిసాన్ సెల్ అధ్యక్షుడు చెన్న కృష్ణ, జిల్లా జనరల్ సెక్రెటరీ మంగు నాయక్, డిసిసి జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అలీ, సేవాదళ్ చైర్మన్ అమీర్‌బాషా పాల్గొన్నారు.

సమాజ అవసరాలను తీర్చేలా విద్యా విధానం

వైవీయూ విసి ఆచార్య చింతా సుధాకర్

ప్రజాశక్తి - కడప అర్బన్

సమాజ అవసరాలను తీర్చేలా విద్యా విధానం రూపొందించాలని వైవీయూ విసి ఆచార్య చింతా సుధాకర్ పేర్కొన్నారు. యూనిసెఫ్, వైవీయూ ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి, బోర్డు ఫర్ కమ్యూనిటీ డెవలప్మెంట్ త్రూ ఎడ్యుకేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 'లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎల్ఐపి)' పై ఒక రోజు ఓరియంటేషన్ కార్యక్రమం ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్ రఘునాథరెడ్డి అధ్యక్షతన విశ్వవిద్యాలయంలోని తాళ్లపాక అన్నమాచార్య సెనెటల్లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని అంతర్జాతీయ స్థాయి అవకాశాలు అందుకునేలా, సమాజంలో ఎదురయ్యే సమస్యల పరిష్కారం చూపేలా కరికులం ఉండాలన్నారు. విద్యార్థులు సమాజంలో భాగమని వారి వారి ప్రాజెక్టుల్లో భాగంగా గ్రామాల్లోకి వెళ్లినప్పుడు సమగ్ర అధ్యయనం చేయాలన్నారు. వీలైతే పరిష్కార మార్గాలను కూడా చూపాలని కోరారు. దేశ అభివృద్ధికి ఆటంకాలుగా మారిన సామాజిక రుగ్మతలను తొలగించే దిశగా అధ్యయనం సాగాలన్నారు. సమస్యలు ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లాలా అధ్యయన నివేదిక ఉండాలన్నారు. స్కిల్ ఓరియెంటెడ్ కోర్సులలో చేరడం ద్వారా, ఇలాంటి శిక్షణలో భాగస్వాములు కావడం ద్వారా నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చన్నారు. ప్రధానాచార్యులు ఎస్ రఘునాథరెడ్డి మాట్లాడుతూ విద్య సమాజాభివృద్ధి, సామాజిక బాధ్యత, విద్యార్థి సంపూర్ణ ప్రగతి సాధించేలా జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి)- 2020 ఉందన్నారు. సిడిసి ఆచార్య కె. రఘు బాబు మాట్లాడుతూ కార్యక్రమం ఉద్దేశాన్ని వివరించారు. వైవీయూ కమ్యూనిటీ డెవలప్మెంట్ కో-ఆర్డినేటర్ విసి సంపత్ కుమార్ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. యునిసెఫ్ కన్సల్టెంట్ పి.స్వాతి మాట్లాడుతూ జనర్, ఫ్రైమ్, నాస్ నివేదికల గురించి వివరిస్తూ లాంగ్వేజ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రాం ఆవశ్యకతను తెలిపారు. యునిసెఫ్ తెలంగాణ రాష్ట్ర కన్సల్టెంట్ శ్రావ్య 'ప్రేరణ మిత్ర' కరదీపిక గురించి అవగాహన కల్పించారు. శిక్షణ ఫౌండేషన్ ఆపరేషన్ మేనేజర్ ఏ అప్పారావు ప్రేరణ మిత్ర యాప్ గురించి తెలిపారు. సమగ్ర శిక్ష అభియాన్ ఏ ఎమ్ ఓ ధనలక్ష్మి అభివృద్ధి ప్రాధాన్యత గురించి తెలిపారు. కార్యక్రమం లో జిల్లాలోని వివిధ డిగ్రీ కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



అతిథులను సన్మానిస్తున్న విసి సుధాకర్

అసమ్మతి నేతల రహస్య సమావేశం

ప్రజాశక్తి-మదనపల్లి

పార్టీ కోసం కష్టపడి, కేసులు పెట్టించుకుని కోర్టుల చుట్టూ తిరుగుతున్న తమని కాదని, కొత్త వ్యక్తులకు మదనపల్లె ఎమ్మెల్యే టికెట్ కట్టబెట్టడంతో ఆయా పార్టీల అసమ్మతి ముఖ్య నేతలు ఆగ్రహావేశానికి లోనయ్యారు. సోమవారం మధ్యాహ్నం అసమ్మతి నాయకులు అందరూ కలిసి స్థానిక మదికయల శివాలయ సమీపంలోని శివనగర్‌లో ఉన్న బిజెపి యువ నేత బండి ఆనంద్ ఇంట్లో మధ్యాహ్నం రహస్యంగా సమావేశమయ్యారు. సుమారు రెండు గంటల పాటు సుదీర్ఘంగా చర్చించారు. రాబోయ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేయాలని చర్చించుకున్నట్లు తెలిసింది. ఈ రహస్య సమావేశంలో జనసేన నాయకులు గంగారపు రాందాస్ చౌదరి, దొమ్మలపాటి యశోస్య రాజ్, ఎస్ఎల్వి రఘు, మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, బిజెపి జర్నలిస్ట్ రాజు, బండి ఆనంద్ పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న అసమ్మతి నేతలు

ముస్లిముల సమస్యలను పరిష్కరిస్తా

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రాజంపేటలోని ముస్లిముల సమస్యలను వైసిపి పెద్దల సహకారంతో పరిష్కరిస్తానని జిల్లా వైసిపి సంయుక్త కార్యదర్శి సయ్యద్ గౌస్‌బాషా హామీ ఇచ్చారు. సోమవారం పట్టణంలోని బైపాస్ రోడ్డులో ముస్లిమ్ యువకులు షేక్ జానీబాషా ఆధ్వర్యంలో సయ్యద్‌బాషాను ఘనంగా సన్మానించారు. వైసిపి జిల్లా జాయింట్ సెక్రెటరీగా సయ్యద్‌గౌస్ బాషాను పార్టీ అధ్యక్షులు వైఎస్.జగన్మోహన్‌రెడ్డి నియ మించడం పట్ల ముస్లిములు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ముస్లిమ్ ఎస్.జి ఇనాయ తుల్లా, ఎస్.ముజఫర్ అహ్మద్, రెస్క్యూ మౌలానా, షేక్ ఖదీర్, పఠాన్ మోసిన్ ఖాన్ పాల్గొన్నారు.



గౌస్‌బాషాను సన్మానిస్తున్న ముస్లిం పెద్దలు

రంజాన్ వేళలు



ఇఫ్తార్	షహరీ
మంగళవారం (సా)	బుధవారం (ఉ)
6.30	5.05



మహిళలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్న సూపర్వైజర్ గౌరీదేవి

పౌష్టికాహార ప్రదర్శన

ప్రజాశక్తి-బి.కొత్తకోట

పోషణ పక్వాడా కార్యక్రమంలో భాగంగా బి.కొత్తకోట ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని కాండ్లమడుగు క్రాస్ సెక్టార్ మాదిగపల్లి అంగన్వాడీ కేంద్రంలో సోమవారం పౌష్టికాహార ప్రదర్శన, ప్రీస్కూలు కిట్ ప్రదర్శించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ జి.గౌరీదేవి మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు పిల్లలు రక్తహీనత బారిన పడకుండా ఆరోగ్యవంతులుగా ఉండాలన్నారు. మిల్లెట్స్ చిరుధాన్యాలు ధాన్యాలు, పాలు, గ్రుడ్లు,సీజనులో దొరికే ఆకుకూరలు, కూరగాయలు ఎక్కువగా తినాలన్నారు. ఆరోగ్యమే-మహాభాగ్యము,ఆకుకూరలు తిన్న ఆరోగ్యమే మిన్న, మునగాకు, పాలకూర వంటివి ప్రతిరోజు తినాలని తల్లులకు వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆశాలు, ఎస్హెచ్జి గ్రూపుసభ్యులు, తల్లులు పాల్గొన్నారు.

మరమ్మతులు చేయించండి

ప్రజాశక్తి-సుండుపల్లి

మండల పరిధిలోని పెద్దమాదిగపల్లెలో మాతమ్మ గుడి దగ్గర ఉండే తాగునీటి బోరు గత రెండు నెలల నుంచి మరమ్మతుకు నోచుకోక పోవడంతో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు గానీ, ప్రజా ప్రతినిధులుగానీ బోరుకు మర మ్మతుల గురించి ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదని అన్నారు. ప్రస్తుతం వేసవి లో తాగునీటి ఎద్దడి తీవ్రతరమవుతుందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పెద్ద మాదిగపల్లెలో తాగునీటి బోరుకు మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

గుండెపోటుతో ఎఎస్ఐ మృతి

ప్రజాశక్తి-బి.కొత్తకోట



రెడ్డెప్పనాయక్(ఫైల్‌ఫొటో)

జిల్లాలోని తంబళ్లపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎఎస్ఐగా పనిచేస్తున్న ఎం.రెడ్డెప్పనాయక్ గుండపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. పిటిఎం మండలం, చంద్రాయునిపల్లి సరిహద్దు చెక్ పోస్టులో విధులు నిర్వహిస్తుండగా ఛాతిలో నొప్పి రావడంతో వెంటనే సహచరులు ఆయన108 వాహనంలో బి.కొత్తకోట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన ఆస్పత్రిలోని డాక్టర్లు మార్గమధ్యంలోనే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఎఎస్ఐ మరణ వార్తతో జిల్లాలోని పోలీసులు విచారం వ్యక్తం చేశారు. నీతి,నిజాయితీగా పని చేసే పోలీస్ ఆఫీసర్‌గా మదనపల్లి, తంబళ్లపల్లి, ముదివేడు తదితర ప్రాంతాల్లో ఎఎస్ఐగా పనిచేస్తూ మంచిపేరు తెచ్చుకున్న రెడ్డెప్ప నాయక్ మృతి పలువురిని కంటతడి పెట్టిస్తోంది. రెడ్డప్పనాయక్ భౌతికకాయానికి ఎమ్మెల్యే ద్వారకానాథ్‌రెడ్డి నివాళి అర్పించి వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీనిచ్చారు.



మాట్లాడుతున్న గంగిరెడ్డి యాదవ్

కూటమితో ఒరిగేదేమీ లేదు

ప్రజాశక్తి-రామసముద్రం

ఎపిలో కూటమి వల్ల ప్రజలకు ఒరిగేదేమీ లేదని మదనపల్లి నియోజకవర్గ కిసాన్ రైతు సంఘం అధ్యక్షులు గంగిరెడ్డి యాదవ్ విమర్శించారు. సోమవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ అధి.కారంలో వున్నప్పుడు ప్రతి పేద, మధ్యతరగతి కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టిందని అన్నారు. ప్రస్తుతం టిడిపి, జనసేన, బిజెపి మూడు పార్టీలు కలసి పోటీ చేయడం వల్ల ప్రజలకు, రైతులకు ఎలాంటి లబ్ధి చేకూరదని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం పేద కుటుంబాలకు భూ సర్వేచేసి నిరుపేదలకు భూమి పంపిణీ చేస్తానన్న హామీ గాలికి వదిలేసిందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో వైఎస్ షర్మిల సారధ్యంలో కాంగ్రెస్ పార్టీ బలపడుతుందని అన్నారు. ఎవరి పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందో ఇప్పటికే ప్రజలు అవగాహన చేసుకున్నారని అన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చరిత్రగల పార్టీ అని రాష్ట్రంలో షర్మిల సారధ్యంలో పూర్వవైభవం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కృష్ణప్ప, ఈశ్వరప్ప , పురుషోత్తం, రెడ్డెప్ప, అంజప్ప, లక్ష్మీపతి పాల్గొన్నారు.

నేటి నుంచి వెంకటేశ్వరస్వామి తిరుణాల

ప్రజాశక్తి-రామసముద్రం

మండలంలోని చెంబకూరు పంచాయతిలో వెలసిన శ్రీ గట్టు వెంకటేశ్వర స్వామి తిరుణాల వేడుకలు నేటితో ప్రారంభం కానున్నాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు. సోమవారం వెంకటేశ్వర స్వామికి అంకురార్పణ చేసినట్లు ఆలయ అర్చకులు ,గ్రామ పెద్దలు,కార్య నిర్వాహకులు తెలిపారు. 20న ధ్వజారోహణ, సూర్య ప్రభోత్సవం, 21 సింహవాహణం, 22న శేషవాహనం, 23 హనుమంత వాహ నం, 24న గజవాహనం 25న ఎదురు కోలోత్సవం, కల్యాణోత్సవం, గరుడోత్సవం, 26న రథోత్సవం, 27 దోపోత్సవం, 28న వసంతోత్సవం, ధ్వజా ఆరోహణ, 29న పూలంగి సేవ, 30న శయనోత్సవం, 31న సుప్రభాత సేవ జరగనున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలు, భక్తాదులు తండోప తండాలుగా వచ్చి స్వామి వారి సేవలో పాల్గొని ఆనందించాలని కోరారు.

పేరు మార్పు

పునగాని సుబ్బనార అను నేను నా పేరు మార్చుకుంటున్నాను. మా ఇంటి అడ్రస్సు గొల్లపల్లి గ్రామం, నందలూరు మండలం, అన్నమయ్య జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో నివాసం ఉంటున్నాను. నేను ఇప్పటి వరకు పునగాని సుబ్బనార (పాత పేరు)గా వాడుకలో ఉన్న నా పేరును పునగాని సుబ్బనరసింహులు(కొత్త పేరు), తండ్రి పునగాని నరసయ్యగా మార్చుకున్నాను. ఇకనుండి నా పేరు పునగాని సుబ్బ నరసింహులు గమనించగలరు.

తాగునీటి కష్టాలు ఇలా.. పట్టకపోతే ఎలా..!

ప్రజాశక్తి - ఖాజీపేట

వేసవి ప్రారంభ దృష్ట్యా తాగు నీటి సమస్యపై ముందస్తు చర్యలు చేపట్టాల్సిన ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగం ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడంతో ప్రజలు తాగు నీటికి అష్ట కష్టాలు పడాల్సి వస్తోంది. భూగర్భ జలాలు పూర్తిస్థాయిలో అడుగంటాయి. ఇప్పటికే పలు గ్రామాల్లో తాగునీటికి పూర్తి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పాడి రైతులు పశువులకు నీరు పెట్టలేక ఇబ్బందులు పడుతున్నారు. చెరువులు, నదులు, కుంటలలో చుక్క నీరు లేక వెల వెలబోతున్నాయి. ప్రజల తాగునీటికి సైతం కష్టాలు పడాల్సి వస్తోంది. మండలం పరిధిలోని పుల్లూరు దళితవాడలో తాగునీటికి ఆ ప్రాంత ప్రజల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాగునీటి మోటర్లలో జలాలు ఇంకిపోవడంతో నీరందడం లేదు. స్థానికంగా ఉన్న నాయకులు స్పందించి తమ సొంత ఖర్చులు వెచ్చించి ట్యాంకర్ ద్వారా మంచినీటి సమస్యను తీరుస్తున్నారు. దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తున్నా ప్రభుత్వం కానీ, అధికార యంత్రాంగాని ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇప్పటికైనా వారు స్పందించి గ్రామాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.



ట్యాంకర్ వద్ద నీటిని పట్టుకుంటున్న గ్రామస్తులు

రాష్ట్ర ప్రజలను నిరాశపరిచిన మోడీ ప్రసంగం

పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

ఆదివారం జరిగిన ప్రజాగళం సభలో ప్రధాని మోడీ చేసిన ప్రసంగం రాష్ట్ర ప్రజలను నిరాశపరిచిందని పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ చిలుకలూరిపేటలో జరిగిన ప్రజాగళంలో ప్రధాని మోడీ రాష్ట్రానికి సంజీవని వంటి ప్రత్యేకహోదా గురించి ప్రస్తావించలేదన్నారు. రాయలసీమకు, ఉత్తరాంధ్రకు బుందేల్ ఖండ్ తరహాలో ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ మాట లేదన్నారు. కడప జిల్లాలో సెల్ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ ఊసే లేదన్నారు. దుగ్గరాజపట్నం ఓడరేవు ప్రసక్తేలేదని ఆయన వివరించారు. రాష్ట్రానికి గుండె కాయ లాంటి అమరావతి రాజధాని గురించి మాట్లాడకపోవడం శోచనీయమన్నారు. రాష్ట్రానికి వర ప్రసాదం అయిన పోలవరం జాతీయ ప్రాజెక్టు గురించి కూడా మాట్లాడక పోవడం దురదృష్టకరమన్నారు. విశాఖ ఉక్కు, విశాఖ మెట్రో రైలు, విజయవాడ మెట్రో రైలు, విశాఖ రైల్వేజోన్, పెట్రోలు కెమికల్ ఇంజనీరింగ్‌పై కూడా మాట్లాడకపోవడం గమనార్హమన్నారు. ఆంధ్రప్రదేశ్‌పై నరేంద్ర మోడీ ప్రభుత్వం మళ్లీ ఎపికి తీరని ద్రోహం చేసిందని తెలిపారు. బిజెపితో వైసిపి పరోక్ష పొత్తు పట్టుకొందని, అందుకే మోడీ రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేయలేదని చెప్పారు. కాంగ్రెసు అధికారంలోకి వస్తే వ్యవసాయ రుణాలు మాఫీతోపాటు పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఆభయం, మహిళలకు మహాలక్ష్మి పథకం, ప్రత్యేకహోదా, విభజన చట్టంలోని అంశాలు అన్ని అమలు అవుతాయని తులసిరెడ్డి పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ధృవకుమార్‌రెడ్డి, రామకృష్ణ, సుబ్రమణ్యం, ఉత్తన్న, వినయ్, బాలం సుబ్బరాయుడు, అమర్ పాల్గొన్నారు.

కంపచెట్లు తొలగించండి మహాప్రభో..

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

స్థానిక నగర పంచాయతీ పరిధిలోని 1వ కౌన్సిల్ వార్డు ప్రకాష్ నగర్‌లో రోడ్డుపై కంపచెట్లు అల్లుకుపోతున్నా అధికారులకు పట్టడంలేదు. అవి రోడ్డును పూర్తిగా మూసేస్తూ ఏపుగా పెరుగుతున్నాయి. రాత్రి సమయంలో వాహనదారులు ఇబ్బందులు గురవుతున్నారని స్థానికులు వాపుతున్నారు. ఇళ్ల మధ్యలో కంపచెట్లు పెరుగుతున్నా అధికారులు ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఖాళీ స్థలాలు, ఇళ్లు అంటూ ప్రజల నుండి పన్నులు వసూలు చేస్తున్నారే తప్ప, ప్రజల సమస్యలు పట్టిం చుకోవడం లేదని ప్రజలు అధికారులపై మండిపడుతున్నారు. ప్రజల ఇబ్బం దులను గమనించి కంప చెట్లను తొలగించాలని అధికారులను కోరుతున్నారు.



రోడ్డుపై అడ్డంగా పెరిగిన కంపచెట్లు



సమాజ సేవలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

సామాజిక సేవలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలి

ప్రజాశక్తి - మైదుకూరు

విద్యార్థులు చదువుతోపాటు సామాజిక సేవలో కూడా భాగస్వాములు కావాలని మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.నారాయణరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని భూమాయపల్లిలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ స్పెషల్ ప్రోగ్రాంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్యాంపులో పాల్గొనాలని, ప్రస్తుతం 50 మందికి మాత్రమే అవకాశం ఉన్నందున నమోదు చేసుకున్న విద్యార్థులు అందరూ తప్పనిసరిగా హాజరు కావాల న్నారు. ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పివి కృష్ణారెడ్డి మాట్లాడుతూ జాతీయ సేవా సంస్థ అనేది చదువులో ఒక భాగమన్నారు. పని అనుభవం, సమాజ సేవలో విద్యార్థులను మరింత ముందుకు తీసుకుపోవడానికి వారిలో సేవ భావాన్ని పెంపొందించడానికి, జాతీయ నిర్మాణాన్ని, దేశభక్తిని సమా జసేవను పెంపొందిస్తాయన్నారు. మొదటి రోజు భూమాయపల్లి ఎంపిపి ఎలిమెంటరీ స్కూల్ పరిసర ప్రాంతంలో శుభ్రపరిచారు. జంతు శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ సి నరసింహారావు, స్కిల్ హబ్ ఫ్యాకల్టీ శివ కేశవ పాల్గొన్నారు.

ఓటు స్వచ్ఛందంగా వేసుకోవచ్చు

ప్రజాశక్తి - చక్రాయపేట

మే 13న జరిగే ఎన్నికల్లో ఓటును స్వచ్ఛందంగా వేసుకోవచ్చని కలెక్టర్ విజయ్‌రామరాజు ప్రజలకు సూచించారు. మండలంలో సమస్యాత్మక పోలింగు కేంద్రాలైన సిద్ధారెడ్డిగారిపల్లె, కుమార్ కాలువ పోలింగ్ బూత్‌లను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజలతో మాట్లాడుతూ ఎవరైన అక్రమాలు, దౌర్జన్యాలకు పాల్పడితే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ, తహశీల్దార్, ఎస్ఐ వినోద్‌కుమార్, రెవిన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత విద్యకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు

ప్రజాశక్తి - వేంపల్లె

ఉచిత విద్య హక్కు చట్టం-(12-1)సి 2009 ప్రకారం 2024-25 విద్య సంవత్సరానికిగాను ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని ఎంఇఓలు జాఫర్ సాదిక్, స్టాలిన్ ఐజాక్ సోమవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. పేద వర్గాల విద్యార్థులకు 25 శాతం మేరకు అన్ని ప్రయివేటు పాఠశాల్లో ఉచిత విద్య అందించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. ఈ నెల 25లోపు దరఖాస్తులు సమర్పించాలని కోరారు. అనాథ పిల్లలకు, హెచ్ఐవి పిల్లలకు 5 శాతం, షెడ్యూల్డ్ కులాలకు 10 శాతం, షెడ్యూల్డ్ తెగలకు 4 శాతం, బలహీన, మైనార్టీ వర్గాల పిల్లలకు 6 శాతం ప్రవేశాలు ఉంటాయన్నారు. విద్యార్థులు ప్రయివేటు పాఠశాల్లో విద్యను అభ్యసించడానికి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

రేపు వెంకటేశ్వర స్వామి దేవస్థాన వార్షికోత్సవం

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

పట్టణ పరిధిలోని కోగటం రోడ్డులోని పద్మావతీపురంలో వెలసిన శ్రీదేవి భూదేవి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం పదవ వార్షికోత్సవాన్ని ఈనెల 20న నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కల్యాణం, గ్రామోత్సవం, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. మధ్యాహ్నం అన్నప్రసాద కార్యక్రమం ఉంటుందన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.

వెండిధార పాత్ర వితరణ

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందుల మిట్ట మల్లేశ్వర స్వామి దేవస్థానం భక్తులైన కొనుపురి రాము వారి సతీమణి కునుపురి సుగుణ రెండు కిలోల వెండిధార పాత్ర స్వామి వారికి సోమవారం సమర్పించారు. కార్యక్ర మంలో ఆలయ కమిటీ చైర్మన్ చింతకుంట సుధీ కర్‌రెడ్డి, ఆలయ పాలక మండల సభ్యులు పొట్టిపాటి మాధవా చారి, నంగి సోమేశ్వరమ్మ, కాంబోజి మల్లికార్జున, మోట రాజశేఖర్, ఆకుల చంద్రావతి, వాణి, సూర్య లక్ష్మి, ఆలయ ఇఒ రమణ. సిబ్బంది పాల్గొన్నారు.

మృతుని కుటుంబ సభ్యులకు పరామర్శ

ప్రజాశక్తి - ఖాజీపేట

మండల పరిధిలోని సుంకేసుల దళితవాడలో ఆదివారం రాత్రి జరిగిన విద్యుత్ ప్రమా దంలో చాట్ల ఓబులేసు మృతి చెందాడు. విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు సోమవారం గ్రామానికి వెళ్లి ఓబులేసు మృత దేహం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్య క్షులు లక్ష్మిరెడ్డి, మేకల శ్రీనివాసుల యాదవ్ (మిల్లుశ్రీను), స్థానిక ఎంపిటిసి చంద్రభాస్కర్ రెడ్డి, గంగవరం కిషోర్ కుమార్ రెడ్డి ఉన్నారు. మృతుడి కుటుంబ సభ్యులను పరా మర్శించారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షిద్దాం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

స్థానిక నెహ్రూ రోడ్డులోని శ్రీ వేదవ్యాస డిగ్రీ కాలేజి ఎన్ఎస్ఎస్ యూనిట్-2,3 ఆధ్వర్యంలో నరసింహపురం, పోట్లదుర్తి గ్రామంలో విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ఎల్.నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని అన్నారు. కళాశాల ప్రెసిడెంటు జి.సుదర్శనరెడ్డి మాట్లాడుతూ మానవ మనుగడ చెట్లతోనే ఆధారపడి ఉందన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు కె.నాగరాజ, ఎస్.పి.యాసిన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి, దాన్ని సంరక్షించాలని కోరారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వి.రామలక్ష్మిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

15వ వార్డులో గడప గడపకూ ప్రచారం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందుల మునిసిపాలిటీ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి ఆదేశాల మేరకు త్వరలో జరిగే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి, వైఎస్ అవినాశ్‌రెడ్డికి ఓట్లు వేసి వేయించి గెలిపించాలని నాయ కులు కోరారు. 15వ వార్డులో సోమవారం గడప గడపకు ప్రచార కార్యక్ర మాన్ని వార్డు కౌన్సిలర్ బొగ్గిటి డేనియల్ పురుషోత్తం, లిడ్ క్యాప్ డైరెక్టర్ రాజే శ్వరి కిష్టమూర్తి, కో-ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి, మాజీ కౌన్సిలర్ కోళ్ల భాస్కర్, సూరి(సూర్యనారాయణ) ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతి గడపకు జగనన్న ప్రభుత్వంలో జరిగిన లబ్ధిని వివరించారు. కార్యక్రమంలో వైసిపి నాయ కులు అంబకపల్లి అంజి, తాలూకా నూరు బాషా సంఘ అధ్యక్షుడు ఫక్రుద్దీన్ వీరయ్య, సుధాకర్, అజరయ్య, మధు, వెంకటస్వామి, సుమిత్ర, మహేష్, సలీం బాబు, యోహన్, శ్రీను, తేజ, నాగరాజు, భార్గవ్, బాలు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి - మైదుకూరు

మైదుకూరు మున్సిపాలిటీ 12వ వార్డుకు చెందిన పలువురు మైదుకూరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం స్వచ్ఛందంగా పార్టీలోకి చేరడం అభినందనీయమన్నారు. సమిష్టిగా కృషిచేసి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడేందుకు ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. చేరినవారిలో అమీర్ బాషా, నాగిరెడ్డి, దావూద్ బాషా, జాగీర్, మన్సూర్, సుబ్బరాయుడు, ముస్లీన్, నిసార్, ఫక్రుద్దీన్, బషీర్ ఉన్నారు. మారుతి, ఆకుల కృష్ణయ్య, సుబ్బరాయుడు, అక్బర్, రాకెట్ రఫీ, అన్వర్, నాయబ్ పాల్గొన్నారు.

నేడు రెడ్యం వైసిపిలోకి..

ఖాజీపేట : ఎపిఎస్ ఆర్‌టిసి మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డితోపాటు ఆయన సోదరులు, బంధువులు మంగళవారం మధ్యాహ్నం వైసిపిలో చేరనున్నారు. ఆ మేరకు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ మైదుకూరు వనిపెంట రోడ్డులోని డిసిఎల్ కల్యాణ మండపంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. కార్యక్ర మానికి ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి, సురేష్ బాబు, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌తోపాటు పలువురు నాయకులు హాజరు కానున్నారని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా వైసిపి అభిమానులు, రెడ్యం కుటుం బ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని ఆయన కోరారు.



వేలంపాట నిర్వహిస్తున్న డిఎల్‌పిఒ పార్వతి

వేలంపాట ఆదాయం రూ.44.76 లక్షలు

ప్రజాశక్తి-గాలివీడు

గ్రామ పంచాయతీ పరిధిలోని బస్టాండు, కూరగాయలు సంత, గొల్ల సంత గేట్ల ద్వారా 2024-25 సంవత్సరానికి రూ.44 .76 లక్షలు ఆదాయం వచ్చినట్లు రాజంపేట డిఎల్‌పిఒ పార్వతి పేర్కొన్నారు. సోమవారం డిఎల్‌పిఒ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించగా బస్టాండ్ గేటు రూ.6.95 లక్షలకు కాల్వపల్లి గంగాధర్ నాయుడు దక్కించుకున్నారు. కూరగాయల సంత రూ.13.51లక్షలకు కాల్వపల్లి బాలప్పనాయుడు, గొర్ల సంతరూ. 24.30లక్షలకు కాల్వపల్లి గంగాధర్ నాయుడు దక్కించుకున్నారు. గత ఏడాది 2022-23 సంవత్సరానికి రూ.54,420లక్షలు పంచాయతీకి ఆదాయం వచ్చిందని, ఈ సంవ్సతరం రూ.44,76లక్షలు ఆదాయం వచ్చిందని తెలిపారు. గత యేడాదితో కంటే రూ.10లక్షల ఆదాయం తగ్గినట్లు చెప్పారు. కార్యక్రమంలో యుపిఆర్‌డి శేఖర్ నాయక్, వైస్ ఎంపిపి మిట్టపల్లి యదుభాషణ్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సురేష్‌కుమార్, వార్డు మెంబర్ అరవీటి రవీంద్రారెడ్డి, సుబ్బారెడ్డి, సూరిబాబు, పరుశురాం, సెట్టివరిపల్లి సూరి, రామకృష్ణ పాల్గొన్నారు.



స్థానిక పోలీసులతో కలిసి కవాతు నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు

గ్రామాల్లో అల్లర్లు సృష్టిస్తే చర్యలు :ఎస్ఐ

ప్రజాశక్తి-పుల్లంపేట

రానున్న ఎన్నికల్లో గ్రామాల్లో ఎవరైనా అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని స్థానిక ఎస్ఐ రఘురాం హెచ్చరించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో 2024 దృష్ట్యా ఎస్‌పి కృష్ణారావు, రాజంపేట డిఎస్‌పి విఎన్‌కె చైతన్య ఆదేశాల మేరకు మండల కేంద్రంలో సోమవారం కేంద్ర బలగాలు, స్థానిక పోలీస్ సిబ్బందితో కలిసి కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.గ్రామాల్లో ఎవరైనా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలందరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని, ప్రజల్లో భరోసా కల్పించడమే మా కర్తవ్యమని తెలిపారు. అనంతరం పాత నేరస్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎఎస్ఐ పిచ్చయ్య, హెడ్ కానిస్టేబుల్ నరసింహులు, అమర, మనోజ్, ఆర్కే, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సిబ్బందికి నగదు బహుమతులు

ప్రజాశక్తి-పీలేరు



సిబ్బందికి బహుమతులు ప్రదానం చేస్తున్న డిపో మేనేజర్

పీలేరు ఆర్‌టిసి డిపోలో అత్యంత మెరుగైన ఇంధన పొదుపు, అత్యధిక ఆదాయం సాధించిన సిబ్బందికి డిపో మేనేజర్ బండ్ల కుమార్ నగదు బహుమతులను ప్రదానం చేశారు. సోమవారం స్థానిక గ్యారేజ్‌లో గేట్ మీటింగ్ నిర్వహించి 99 లీటర్ల అత్యధిక ఇంధన పొదుపు సాధించిన డ్రైవరు డిటి.రెడ్డికి ప్రథమ బహుమతిగా రూ.500లు, 95 లీటర్ల డీజిల్ పొదుపు సాధించిన ఇ.గోవిందుకు ద్వితీయ బహుమతిగా రూ.300లు నగదు బహుమతిని అందిం చారు. కిలోమీటరుకు రూ.38.41 ఆదాయం తీసుకువచ్చిన కండక్టర్ ఎన్ఎస్ చంద్రకు ప్రథమ బహుమతి, కండక్టర్ నిర్మలకు ద్వితీయ నగదు బహుమతి, ప్రశంసాపత్రం అందించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌ఛార్జి గ్యారేజ్ ఇన్‌ఛార్జి సిబ్బంది పాల్గొన్నారు.

క్రైం కార్నర్

టిడిపి నేత రాజారెడ్డిని చంపించింది కన్న కూతురే

- వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడని ప్రియుడితో కలిసి హత్య

- ట్రైనీ డిఎస్‌పి ప్రశాంత్, ఎస్ఐ తిప్పేస్వామి

ప్రజాశక్తి-ములకలచెరువు

జిల్లాలో సంచలనం రేకెత్తించిన టిడిపి నేత రాజారెడ్డి హత్య కేసును పోలీసులు చేదించారు. ఈ హత్య కేసులో హత్య కాబడిన రాజారెడ్డి కుమార్తె, తన ప్రియుడితో కలిసి తన తండ్రిని హత్య చేయించినట్లు నిర్ధారించారు. ఈ మేరకు సోమవారం హత్య కేసులో నిందితులను ట్రైనీ డిఎస్‌పి ప్రశాంత్, ఎస్ఐ తిప్పేస్వామిలు నిందితుల అరెస్టును చూపించారు. ట్రైనీ డిఎస్‌పి ప్రశాంత్ సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. సంచలనం రేకెత్తించిన టిడిపి నేత బురకాయలకోట గ్రామ కమిటీ మాజీ అధ్యక్షుడు దయ్యాల రాజారెడ్డిని(55) తెల్లవారుజామున హత్య కాబడిన విషయం తెలిసిందేనని అన్నారు. హత్య కాబడిన రాజారెడ్డి కుమార్తె బ్రాహ్మణి (24) తన ప్రియుడు అరుణ్ (29) కన్న తండ్రిని హత్య చేయించినట్లు నిర్ధారించామన్నారు. నిందితులు కూడా హత్య తామే చేసామని పోలీసుల ముందు ఒప్పుకున్నారని చెప్పారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా, తంబళ్లపల్లె నియోజకవర్గంలోని మొలకలచెరువు మండలం, బురకాయలకోట పంచాయతీ, తుమ్మనగుట్ట రైల్వే స్టేషన్ సమీపంలోని కోళ్ల ఫారంలో నిద్రిస్తున్న రాజారెడ్డిని వారం రోజుల క్రితం హత్య కావడంతో ఈ కేసును సవాలుగా తీసుకున్న పోలీసులు మదనపల్లి డిఎస్‌పి ప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు లోతుగా దర్యాప్తు చేపట్టి, పక్కాగా అందిన ఆధారాలతో నిందితులను గుర్తించినట్లు చెప్పారు. రాజారెడ్డిని హత్య చేసింది కుటుంబ సభ్యులేనని నిర్ధారణకు వచ్చినట్లు చెప్పారు. ఈ కేసులో అక్రమ సంబంధానికి తండ్రి అడ్డుగా ఉన్నాడని, ఆస్తిలో వాటా ఇవ్వలేదన్న కోపంతో కన్న కూతురు బ్రాహ్మణి తన ప్రియుడు అరుణ్‌కుమార్‌తో కలిసి అర్థరాత్రి నిద్రపోతున్న తండ్రిని గడ్డపారతో తలపై మోదీ దారుణంగా హత్య చేయించినట్లు పట్టుబడిన నిందితులు నేరం అంగీకరించారని అన్నారు. హత్యకు ఉపయోగించిన గడ్డపారను నిందితుడు రైల్వే స్టేషన్ దగ్గర బైక్ పార్కు చేసిన ముళ్లపొదల్లో దాచిపెట్టడంతో స్వాధీనం చేసుకొని , బ్రాహ్మణి వద్ద సెల్ ఫోన్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు. నిందితులను కోర్టులో హాజరు పరుస్తున్నట్లు తెలిపారు.



నిందితుల వివరాలను తెలుపుతున్న ట్రైనీ డిఎస్‌పి ప్రశాంత్, ఎస్ఐ తిప్పేస్వామి